క్లుప్తంగా

ఉపాధి ఏపీఓకు సత్కారం



ఉపాధి ఏపీఓ పార్వతిని సత్కరిస్తున్న దృశ్యం

సరుబుజ్జిలి: విధి నిర్వహణలో సక్రమంగా పని చేసే అధికారులకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎంపీపీ కిల్లి రమాదేవి, జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు అన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధి ఏపీఓ బొత్స పార్వతికి ఇటీవల గణతంత్ర దినోత్సవం రోజున కలెక్టర్ పురస్కారం అందించారు. సోమవారం ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధి సిబ్బంది ఆమెను సత్కరించారు. మండల ప్రత్యేకాహ్వానితుడు కె.వి.జి.సత్యనారాయణ, వైస్ ఎంపీపీ జి.వి.శివానందమూర్తి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత అవసరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు శ్రీకాంత్

జలుమూరు: సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత చాలా అవసరమని జలుమూరు పీహెచ్‌సీ మెడికల్ అధికారి తాడేల శ్రీకాంత్ అన్నారు. చిన్నదూగాంలో జ్వరం, డయేరియా కేసులు నమోదు కావడంతో సోమవారం మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పర్యవేక్షకులు చిన రాజులు, చిన్నారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఔదార్యం



మోహన్ కుటుంబ సభ్యులు ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

జలుమూరు: తమతోపాటు కలిసి చదువుకున్న మిత్రుడు ప్రమాదంలో మృతి చెందడంతో తాము ఉన్నామంటూ వారంతా తలో చేయి వేసి ఈ కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. చెన్నయవలస పంచాయతీకి చెందిన ముంజేటి మోహన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. 2000–01లో కలిసి చదువుకున్న పదో తరగతి విద్యార్థులు రూ.50 వేల నగదు సమకూర్చి మోహన్ భార్య కృష్ణవేణి, కుమార్తె నందిని, కుమారుడు రామ్‌చరణ్‌కు సోమవారం అందజేశారు. చింతాడ బాలకృష్ణ, నత్తల కిరణ్, ఎ.వెంకటరమణ తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన



గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

కొత్తూరు: మండలంలోని హంస కాలనీలో దేవదాయశాఖ మంజూరు చేసిన నిధులతో నిర్మిస్తున్న కాశీ విశ్వేశ్వర ఆలయం పనులను సోమవారం దేవదాయశాఖ జేఈఈ టి.చందన, కె.వెంకటరమణ పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఇంతవరకు చేపట్టిన పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మజ్జి వెంకటరావు, బి.వెంకటరావు, పి.మోహనరావు, కె.రవి, డి.ఆదినారాయణ, ప్రకాష్, నీలకంఠం పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



పాతపట్నం: వాహన పత్రాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ కామేశ్వరరావు

పాతపట్నం: ఆంధ్ర–ఒడిశా సరిహద్దు అయిన పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఎస్‌ఐ ఎస్.కామేశ్వరరావు, సిబ్బంది సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని సీఐ ఎం.వినోద్ బాబు ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా తిరుగుతున్న వారికి జరిమానాలు విధించారు.

మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే చర్యలు

కొత్తూరు: నిషేధిత నాటుసారా, మద్యం, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించినా కేసులు నమోదు చేస్తామని కొత్తూరు సెబ్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ డి. ప్రభాకరరావు తెలిపారు. మండలంలోని నివగాం, మాతల గ్రామాల మధ్య సోమవారం ఆటోలు, ఇతర వాహనాలను తనిఖీ చేశారు. ఒడిశా రాష్ట్రం హడ్డుబంగి తదితర గ్రామాల నుంచి నాటుసారా, మద్యం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు ఆటో డ్రైవర్లపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఆమదాలవలస: సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



జలుమూరు: సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

ఆమదాలవలస: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతోపాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానిదని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మున్సిపాల్టీ పరిధిలో గల తిమ్మాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి జగన్ అంటే ప్రజలకు ధీమా అని, అమలు చేస్తున్న పథకాలే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి శ్రీరామరక్ష అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారని, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందనే దీనికి నిదర్శనమన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, సంపతిరావు రామారావు, మెట్ట చక్రధరరావు, కిల్లి అప్పలనాయుడు, కిల్లి చంద్రరావు, పొన్నాడ చిన్నారావు, పాదిలాపు తిరుపతి, దుంపల చిరంజీవి, సాధు కామేశ్వరరావు, శిమ్మా జగదీష్, శిమ్మ సత్యనారాయణ, సంపతిరావు అరుణ్‌కుమార్, హనుమంతు రాము, కూర్మాన రాము, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇది అందరి ప్రభుత్వం

జలుమూరు: అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మాకివలసలో పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామంలో కాలవలు, సీసీ రోడ్లు నిర్మించాలని సర్పంచ్ అల్లు దాలప్పన్న, అల్లు పద్మావతి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్‌తోపాటు గంగన్నపేటకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, ఈ గ్రామంలో విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగిపోయాయన్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వీటిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. ప్రాధాన్యతాక్రమంలో సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ వాన గోపి అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షుడు పి.ముసలినాయడు, రాజప్పల నాయుడు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కనుసు సీతారాం, వైస్‌ఎంపీపీ తంగి మురళీకృష్ణ, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, ఎంపీటీసీ వెలమల అసిరినాయుడు, పైడి విఠలరావు, బుక్కా లక్ష్మణరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మధరావు, ఎం.శ్యామలరావు, వాన నాగేశ్వరరావు, కె.హరిప్రసాద్, రావాడ చందనబాబు, అంపోలు తిరుపతిరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నేడు పర్లాంలో..

గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం పర్లాంలో మంగళవారం సాయంత్రం నిర్వహించనున్నామని ఎంపీపీ వాన గోపి, సర్పంచ్ తాడేల త్రినాథ్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

మనమందరం సేవకులం

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే పనిచేయాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కోసం ప్రజాప్రతినిధులకు సచివాలయ సిబ్బంది సకాలంలో సమాచారం ఇవ్వడం లేదని పలువురు సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు ప్రభుత్వం బోర్లు మంజూరు చేస్తుందని.. తహసీల్దార్ ఫీజుబిలిటీ ధ్రువపత్రం అందించకపోవడంతో సకాలంలో దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని ఎంపీపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని, అధికారులు సానుకూలంగా స్పందించి వర్తింపజేయాలే తప్ప కొర్రీలు పెట్టవద్దన్నారు. వీటితోపాటు పలు సమస్యలపై సభ్యులు చర్చించారు. వైస్ ఎంపీపీలు గుణుపురం రామారావు, ఎడ్ల అసిరయ్య, మండల ప్రత్యేకాధికారి వి.జయరాజ్, తహసీల్దార్ ప్రవల్లికాప్రియ, ఎంపీడీఓ విశ్వేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గృహసారథుల బాధ్యతలు కీలకం



మాట్లాడుతున్న ఎంపీపీ మురళి

నరసన్నపేట: ప్రజల మన్ననలు పొందుతున్న వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోనికి వస్తే పేదలందరికీ మేలు జరుగుతుందని, దీంట్లో గృహసారథుల బాధ్యతలు కీలకమని ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. మండలంలో గృహసారథుల నియామకం చురుగ్గా జరుగుతుందన్నారు. నరసన్నపేట టౌన్‌లో ఉన్న సచివాలయాల పరిధిలో గృహ సారథుల నియామకంపై ఆయన సోమవారం సమీక్ష చేశారు. మండలంలో ఇప్పటికే 28 పంచాయతీల నుంచి జాబితాలు చేరాయని, మిగిలిన 8 పంచాయతీల నుంచి కూడా ఎంపిక చేసి పంపాలని కోరారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, మండల కన్వీనర్ సురంగి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

ఆమదాలవలస: పట్టణంలోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ స్టేషన్‌లో మంగళవారం ఉదయం 11 గంటలకు ద్విచక్ర వాహనాల వేలం నిర్వహించనున్నారు. ఈ మేరకు స్టేషన్ ఎస్‌ఐ కె.సునీల్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది పట్టుబడిన వాహనాలను వేలం వేస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్నవారు రూ.1000 ఎంట్రీ ఫీజు చెల్లించి, ఆధార్ కార్డుతో హాజరుకావాలని సూచించారు.

బూర్జలో 2వ తేదీన..

బూర్జ: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గతేడాది పట్టుబడిన మూడు ద్విచక్ర వాహనాలను ఫిబ్రవరి 2 తేదీ ఉదయం 10:30 గంటలకు వేలం వేయనున్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై బి.అశోక్‌బాబు సోమవారం తెలియజేశారు. ఆసక్తి ఉన్నవారు రూ.వేయి ఎంట్రీ ఫీజు చెల్లించి, ఆధార్ కార్డుతో హాజరుకావాలన్నారు.

గుండె సంబంధిత వ్యాధులపై అప్రమత్తం



నరసన్నపేట: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నరసన్నపేట: గుండె సంబంధిత వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జెమ్స్ ఆస్పత్రి వైద్యుడు బరాటం సాయితేజ అన్నారు. స్థానిక ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కళింగ కోమట్లు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 30 ఏళ్ల దాటిన వారందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వృద్ధులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆహారపు అలవాట్లు మార్చుకోవాలన్నారు. క్రమ తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో గుండె వ్యాధులకు మంచి వైద్యం లభిస్తుందన్నారు. శిబిరంలో 160 మందికి తనిఖీలు చేపట్టారు. కళింగ కోమట్లు జిల్లా అధ్యక్షుడు తంగుడు జోగారావు, నరసన్నపేట సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, బోయిన బాలకృష్ణ, బద్రీనాథ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన..

పొందూరు: స్థానిక ఎరుకుల పేట భద్రమహంకాళీ ఆలయం ఆవరణలో సోమవారం జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఎరుకులపేట, ఎరుకుల కాలనీ, కుమ్మరి కాలనీ, జోగన్నపేట, సాయిబుల కాలనీలకు చెందిన సుమారు 200 మంది రోగులకు వైద్యులు ప్రవీణ్, నాయుడు, శ్రీదేవి, రాజు, చంద్రశేఖర్ వైద్య పరీక్షలు చేశారు.

సంచార పశు వైద్యశాల వాహనాల ప్రారంభం



సారవకోట: సంచార పశు వైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పాతపట్నం: డ్రైవింగ్ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

సారవకోట: సంచార పశు వైద్యశాల వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సూచించారు. మండల పరిషత్ ఆవరణలో సోమవారం సారవకోట, జలుమూరు మండలాలకు మంజూరు చేసిన సంచార పశు వైద్యశాల వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు వైద్య సేవలందించేందుకు ఈ వాహనాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేసి రైతులకు వ్యవసాయంతో పాటు పాడి ద్వారా ఆదాయం పొందేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, పశు సంవర్ధక శాఖ ఏడీ జయరాజ్, ఎంపీడీఓ విశ్వేశ్వరరావు, తహసీల్దార్ ప్రవల్లికాప్రియ తదితరులు ఉన్నారు.

పాతపట్నం: పశువులకు అత్యవసర సమయాల్లో చికిత్స అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ సంచార పశు వైద్యసేవ వాహనాలను ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సోమవారం స్థానిక గ్రామ సచివాలయం–1 వద్ద రెండు వాహనాలను ఎమ్మెల్యే డ్రైవింగ్ చేసి ప్రారంభించారు. పశువులు అనారోగ్యానికి గురైతే నంబర్‌కు 1962 ఫోన్ చేయాలన్నారు. ఇంటి వద్దకే వాహనం చేరుకుని సకాలంలో వైద్యం అందిస్తారన్నారు. పాతపట్నం, కొత్తూరు ఏడీలు ఎం.కరుణకరరావు, జి.నారాయణరావు, తహసీల్దార్ కె.రవిచంద్ర, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఏఓ అప్పలనాయుడు, ఈఓ కుర్మారావు, ఏఎంసీ చైర్మన్ కె.అర్జునుడు, వైస్‌ఎంపీపీ ఎస్ ప్రదీప్, పార్టీ నాయకులు గేదెల సూర్యం, పనుకు మోహన్, బొంగు శ్రీరాములు, బెనియా వెంకటరమణ, చీకటి పద్మరాజు, వైద్యులు శ్రీవాణి, అనిల్‌కుమార్, హరికృష్ణ, మౌనిక, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లెప్రసీని రూపుమాపుదాం

మెళియాపుట్టి: కుష్టు వ్యాధికి అవగాహనే నివారణ మార్గమని ఆంపురం సర్పంచ్ జమ్మయ్య, ఇల్లాయిపురం సర్పంచ్ గౌరీష్ అన్నారు. సోమవారం మండలంలోని ఇల్లాయిపురం సచివాలయంలో లెప్రసీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీ సంతోష్ కుమార్ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యదర్శి తవిటినాయుడు, వీఆర్వో రత్నం, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జలుమూరు: చిన్నదూగాంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి తాడేల శ్రీకాంత్, డీపీఎంఓ వాన సురేష్‌కుమార్, సీహెచ్‌ఓ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: తాడివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం లఖినేని హేమనాచార్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నరసన్నపేట: జిల్లాలోని కుష్టు రోగులను ఆదుకుంటామని రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ జగన్మోహనరావు అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాల్లో భాగంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బ్రైట్ ఫ్యూచర్ డవలప్‌మెంట్ ట్రస్టు సహకారంతో 30 మందికి నిత్యవసర సరుకులు, మందుల కిట్లు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సంస్థ స్థానిక ప్రతినిధి లింగరాజు, కళింగ కోమట్ల సంఘం ప్రతినిధులు ఊణ్ణ వెంకటేశ్వరరావు, బోయిన బాలకృష్ణ, బ్రైట్ ఫ్యూచర్ సంస్థ ప్రతినిధులు వెంకటేశ్వరరావు, ఎలీసా పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: కుష్టు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని రావివలస సర్పంచ్ వండాన కృష్ణ అన్నారు. గ్రామంలో విద్యార్థులు, గ్రామస్తులు, ఆరోగ్యశాఖ సిబ్బంది ర్యాలీలు, అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పాతపట్నం: కోర్టు కూడలిలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాల వేస్తున్న సర్పంచ్ బూరల్లి శంకర్

గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దామని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సోమవారం గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు నివాళులర్పించారు. గాంధీజీ శాంతి మార్గంలోనే స్వాతంత్ర్యం సంపాదించారన్నారు. పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తూరు: తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ఎల్.ఎన్.పేట: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న టిస్ సంస్థ సభ్యులు

జగనన్న చేదోడు పేదలకు వరం



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: రజక, నాయీబ్రాహ్మణ, దర్జీలకు ప్రభుత్వ అందిస్తున్న జగనన్న చేదోడుతో ఆర్థికంగా ఆసరగా నిలుస్తుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం–1 గ్రామ సచివాలయం వద్ద నియోజకర్గ స్థాయిలో జగనన్న చేదోడు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చేదోడు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నియోజకవర్గంలో జగనన్న చేదోడు పథకంతో 1,280 మంది లబ్ధి పొందారన్నారు. జగనన్న చేదోడు పోస్టర్‌ను ఆవిష్కరించారు. లబ్ధిదారులతో కలిసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

నెరవేరనున్న జిల్లా ప్రజల కల

- బలసలరేవు బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం
- రూ.87 కోట్ల నిధుల మంజూరు
- స్థల పరిశీలన చేసిన స్పీకర్ తమ్మినేని సీతారాం



బలసలరేవు బ్రిడ్జి నిర్మాణ పనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: జిల్లా ప్రజల కలను నెరవేర్చనున్న సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా రుణపడి ఉంటారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని ఇసుకలపేట గ్రామం సమీపంలో నాగావళి నదీతీరంపై నిర్మించనున్న బలసలరేవు బ్రిడ్జి నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి సోమవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ నాగావళి నదిపై బ్రిడ్జి నిర్మాణంతో ఆమదాలవలస, శ్రీకాకుళం, రాజాం నియోజకవర్గ ప్రజల వ్యాపార, రవాణాకు అనుకూలంగా ఉంటుందన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి రూ.87 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ బ్రిడ్జి పనులను ఫిబ్రవరిలో సీఎం జగన్ శంకుస్థాపన చేస్తారన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసిన సీఎం జగన్‌కు జిల్లా ప్రజలు తరపున ధన్యావాదాలు తెలియజేశారు. బ్రిడ్జి నిర్మాణం వల్ల ఇచ్ఛాపురం నుంచి రాజాం వరకు సుమారు 80 కిలో మీటర్ల దూరం తగ్గుతుందని తెలిపారు. తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణీ సీతారాం, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ కె.కాంతిమతి, ఈఈ రవినాయక్, డీఈ జాన్ వీక్లీస్, జేఈ ఆంజనేయనాయక్, ఆర్డీఓ బి.శాంతి, ఆర్ఐ శిరీష, వీఆర్వో రాంబాయి, సర్వేయర్ గోపి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వలంటీర్లకు నియామకపత్రాల అందజేత



వలంటీర్లకు నియామకపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

జలుమూరు: గ్రామ వలంటీర్లకు అప్పగించిన పనిని సక్రమంగా నిర్వర్తించి, లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సోమవారం జలుమూరు మండల పరిషత్ కార్యాలయంలో కరకవలస, చిన్నదూగాం పంచాయతీల్లో నూతనంగా నియమించిన గ్రామ వలంటీర్లకు నియామకపత్రాలు అందించారు. ఎంపీపీ వాన గోపి, ఎంపీడీఓ రవి కుమార్, వైస్‌ఎంపీపీ తంగి మురళీకృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు కనుసు సీతారాం పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

పనిచేయని వీఓఏలను తొలగిస్తాం

సరుబుజ్జిలి: విధి నిర్వహణలో సక్రమంగా పని చేయని వీఓఏలను మార్చి చివరి నాటికి విధుల నుంచి తొలగించడం జరుగుతుందని వైకేపీ ఏరియా కో ఆర్డినేటర్ సి.హెచ్.నారాయణరావు హెచ్చరించారు. స్థానిక వైకేపీ కార్యాలయంలో వీఓఏలతో సోమవారం సమీక్ష నిర్వహించారు. కొంత మంది వీఓఏలు సంఘాల్లో భారీగా ఆర్థికపరమైన అక్రమాలకు పాల్పడినట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటివాటి పట్ల విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధన దిశగా సిబ్బంది పనిచేయాల్సి ఉంటుందన్నారు. వైకేపీ ఏపీఎం కమలకుమారి పాండ్యన్, ఎల్‌సీ ఏపీఎం ధనలక్ష్మి, అకౌంటెంట్ కల్యాణి పాల్గొన్నారు.

బిల్లుల చెల్లింపులో కొర్రీ

సరుబుజ్జిలి: ఇస్కలపాలెం చెత్త సంపద కేంద్రానికి సంబంధించి రూ.లక్షా 10 వేలు బిల్లుల చెల్లింపులో సబ్‌ట్రెజరీ అధికారులు లేనిపోని కొర్రీలు వేసి తిరస్కరిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ బద్రి రామారావు ఆరోపించారు. మండల కేంద్రంలో సోమవారం విలేకర్లతో మాట్లాడారు. చెత్త సంపద కేంద్రానికి సంబంధించిన ఎం బుక్ నంబర్, పేజీ నంబర్ సక్రమంగా వేసి జనవరి 5న గ్రామ పంచాయతీ నుంచి పంపించామన్నారు. ఎంబుక్ స్కాన్ చేయలేదనే నెపంతో తిరస్కరించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. తక్షణమే ట్రెజరీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదేవిషయమై ట్రెజరీ డీడీఓ మనోహర్ వద్ద ప్రస్తావించగా ఆడిట్ అభ్యంతరాల వల్ల నిబంధనల ప్రకారం తిరస్కరించాం, త్వరలో బిల్లుల చెల్లింపు చేస్తామని వెల్లడించారు.

పెన్షనర్ల మండల అధ్యక్షుడిగా సింహాచలం

హిరమండలం: ప్రభుత్వ పెన్షనర్ల మండల అధ్యక్షుడిగా కె.సింహాచలంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు ఎస్.సాయిబాబా తెలిపారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో పెన్షనర్ల కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా అర్జున్ పాణిగ్రాహి, ఉపాధ్యక్షులుగా డి.దాలయ్య, బి.మల్లేసు, జాయింట్ సెక్రటరీగా ఎ.సూర్యనారాయణ, ట్రజరీగా కె.సవరయ్య, కన్వీనర్‌గా పి.నర్సింహులతోపాటు సభ్యులను ఎన్నుకున్నారు.


కులం పేరుతో దూషించారని ఫిర్యాదు



ఫిర్యాదు అందజేస్తున్న నాయీబ్రాహ్మణులు

సారవకోట: మండలంలోని అలుదు గ్రామానికి చెందిన జి.ఢిల్లీశ్వరరావును అదే గ్రామానికి చెందిన మెండ కైలాసరావు కులం పేరుతో దూషించారని నాయీబ్రాహ్మణులు సోమవారం స్థానిక పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. సెలూన్‌లో పనిచేసుకుంటున్న ఢిల్లీశ్వరరావును కులంపేరుతో దూషించడంతోపాటు చేతితో కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరావు, మండల సంఘం నాయకులు జమ్ము గంగులు, యలమంచి రామారావు తదితరులు ఉన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న ఎంపీపీ కర్నేన దీప

బూర్జ: అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ కర్నేన దీప అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో 2023–24కు సంబంధించి అంచనా బడ్జెట్‌ను ఎంపీపీ కర్నేన దీప అధ్యక్షతన ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌కు సభ్యుల ఆమోదం తెలిపారు. జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పార్టీ మండల అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా బడ్జెట్ ఆమోదం



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, తదితరులు

సరుబుజ్జిలి: మండల పరిషత్‌కు సంబంధించిన 2022–23 సవరణ, 2023–24 అంచనా బడ్జెట్‌ను సభ్యుల ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎంపీపీ కిల్లి రమాదేవి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2022–23 ప్రారంభ నిల్వ బడ్జెట్, 2023–24 అంచనా (మిగులు) బడ్జెట్‌ను సభ్యులు ఆమోదించినట్లు ఎంపీడీఓ మురళీమోహన్‌కుమార్ తెలిపారు. మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ జి.వి.శివానందమూర్తి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, ఎంపీటీసీలు ఇల్లాకుల ఈశ్వరమ్మ, సురవరపు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.